


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 06 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3




## ఆర్యవైశ్య మిత్రులతో ఆత్మీయ సమావేశం

భానుపురి/సూర్యాపేట టౌన్



విజయవాడ నుండి హైదరాబాద్‌కు వెళుతూ మార్గ మధ్యలో మాజీ తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ ఏర్పాటు చేసిన తేనీటి విందును స్వీకరించి, అక్కడి ఆర్యవైశ్య మిత్రులతో ఆప్యా యంగా ముచ్చటించారు. ఈ ఆత్మీయ కలయికలో పరస్పర అభిప్రాయాలను పంచుకుంటూ, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి ఐక్యతకు సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త రాచర్ల కమలాకర్ సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య, శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట అధ్యక్షులు బచ్చు పురుషోత్తం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమా ప్రవీణ్ కుమార్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చల్లా లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

భానుపురి /సూర్యాపేట టౌన్



లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని లయన్స్ సర్వీస్ సెంటర్ లో అధ్యక్షులు యాద కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు జీవితాన్ని ఇస్తారని తెలిపారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకొని సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యా యులను సన్మానించుకోవడం గర్వకారణమన్నారు. సంద ర్భంగా ఉపాధ్యాయులు పుప్పాల వీరన్న త్రివేణి హరి, చేకూరి సాయి కృష్ణ గోపారపు రాజు, పి శ్రీనివాస్ ,రవికృష్ణ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు పటేల్ నరసి ంహారెడ్డి, మిర్యాల సుధాకర్ తోట. శ్యామ్, కొండపల్లి లక్ష్మారెడ్డి కొండ సంతోష్ వీర్లపాటి. వెంకటేశ్వర్లు గుడిపాటి రమేష్, బొమ్మగాని శ్రీనివాస్ తేరేటపల్లి సతీష్ ,శబరి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

భానుపురి/ సూర్యాపేట కల్చరల్







శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. సూర్యాపేట ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని తెలిపారు. ఆర్య వైశ్యులు ఆధ్యాత్మిక సామాజిక సేవలలో ఎప్పుడు ముం దుంటారని కొనియాడారు. ప్రతిష్ట వార్షికోత్సవంలో భాగంగా మొదట రోజుస్వస్తివాచకం, దీక్షాధారణ, వాస్తు పూజలు రిత్వికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు . ఈ కార్య క్రమంలో శ్రీ లక్ష్మీనం ˊసింహ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల గురునాథం ఆలయ కమిటీ సభ్యులు మంచాల రంగయ్య, ఉప్పల వెంకటేశ్వర్లు, గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు, నూనె యుగంధర్, గజ్జల రవీందర్, వీర్లపాటి వెంకటేశ్వర్లు, మంచాల అంబరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

భానుపురి /మిర్యాలగూడెం



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పీఎం సిరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా వారు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యా యులు జీవితాన్ని ఇస్తారని కొనియాడారు. శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఉదయం 9 గంటలకే ప్రార్థన సమయానికి వచ్చి ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. మిర్యాలగూడలో అత్యధికంగా విద్యార్థులు ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అంటే నాకు ఎంతో అభిమానం ఉందన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలని తెలిపారు. ఈ సందర్భంగా 45 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ధర్మా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యన్. విజయకుమారి వార్డ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

భానుపురి /సూర్యాపేట టౌన్



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మొరిశెట్టి లక్ష్యాది, పట్టణ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ఉపాధ్యాయులు గుండా రమేష్ , వల్లెంల శేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ప్రగతి స్కూల్ నందు పదవ తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు సంస్కారం నేర్పించి, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. సమాజంలో గురువు యొక్క పాత్ర వెలకట్టలేని అన్నారు. తమకు విద్య నేర్పిన గురువు లను ఉపా ధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, చెంచల నిఖిల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం,జూలకంటి నాగరాజు, నూనె యుగంధర్, సోమ ప్రవీణ్, గజ్జి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తులను ఆశ్రయించ వద్దు

భానుపురి /సూర్యాపేట టౌన్



మున్సిపాలిటీ ద్వారా అందించే వివిధ సేవలు పూర్తిగా ఆన్‌లైన్ ప్రక్రియలోనే, నిబంధనల ప్రకారం జరుగుతున్నందున ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి సూచించారు. భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ జారీ, ఇంటి నంబర్ల మంజూరు, జనన ధ్రువీకరణ పత్రాల జారీ తదితర సేవలకు సంబంధించి నేరుగా మున్సిపల్ కార్యాలయ అధికారిక ప్రక్రియను మాత్రమే అనుసరించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ నుంచి జారీ చేసే భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్, ఇంటి నంబర్లు, జననా -మరణ సర్టిఫికెట్లు తదితర సేవలన్నీ నిర్దేశిత నియమ నిబంధనల మేరకు ఆన్‌లైన్ విధానంలోనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సేవలు ఇప్పిస్తామంటూ ఎవరైనా మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించవద్దని స్పష్టం చేశారు. మున్సిపల్ సిబ్బంది ఎవరైనా సేవల కోసం డబ్బులు అడిగినా, ఇతర ఆర్థిక లావాదేవీలకు పాల్పడాలని కోరినా వెంటనేతన దృష్టికి తీసుకొని వొస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగు నని కమిషనర్ హన్మంత రెడ్డి సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## సూర్యపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం

భానుపురి /సూర్యాపేట టౌన్






ఉపాధ్యాయులు నేర్పిన నైతిక విలువలను జీవితాంతం పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా జీవించడమే మనం వారికి ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని శనివారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం తో పాటు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో యోగా సాధకులు యోగా గురువు చాడపాపిరెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు గురువు యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కి జీవితం మనకు నేర్పిన వినమ్రతను, గురు శిష్యుల మధ్య ఉండాల్సిన పవిత్ర బంధాన్ని నేటి తరం పునః పరిశీలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, చంద్రశేఖర్, రాములు లను సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వల్కి లింగయ్య, మల్లారెడ్డి, నేతగాని వెంకన్న, గోరెంట్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్ బాణాల శ్రీనివాస చారి మురళీకృష్ణ, బాలకృష్ణ, మంజుల, సరిత, జ్యోతి, ధనలక్ష్మి, పద్మ, మొదలగువారు సాధకులు పాల్గొన్నారు. బ్రాహ్మణ కళ్యాణ మండపంలో మహిళా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చింత మల్ల సుజాత, దండ ధన లక్ష్మి, వై నిర్మల, కె సమత,పో రెడ్డి కవిత లను సన్మాని ంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఉమాలక్ష్మి విజయ, రాములమ్మ, సింధుజ, సింధు, విజయ, స్వరూప, కరుణశ్రీ, సామ్రాజ్యం, శోభ, స్వాతి మొదలగు సాధకులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్రను పోషిస్తారని, ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణ, ఉత్తమ సంస్కారాన్ని అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు, బిక్కుమల్ల అరుణ్ కుమార్, సోమ మురళి, బండారు శేఖర్, పోతుగంటి రామయ్య, గుండా వెంకటేశ్వర్లు, దేవర శెట్టి జనార్ధన్, గోపారపు రాజు, రాపర్తి నవీన్, దేవరశెట్టి నాగరాజు, నకరికంటి లక్ష్మయ్య, చల్లా సోమయ్య, చారగండ్ల కృష్ణ, అన్నపూర్ణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, పొలిటికల్ చైర్మన్ రాచ కొండ శ్రీనివాసు, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్ ,తల్లాడ సోమయ్య, బెలిదె అంజయ్య, నవిలిపురి నరేందర్, సోమ వెంకటే శ్వర్లు, సోమ ప్రవీణ్ , తోట లక్ష్మీ నరసయ్య, సోమ సోమేశ్వరరావు, గుడిపాటి రమేష్ తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు శ్రీధర్, చంద్రశేఖర్, రాము లు లను సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వల్కి లింగయ్య, మల్లారెడ్డి, నేతగాని వెంకన్న, గోరెంట్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్ బాణాల శ్రీనివాస చారి మురళీకృష్ణ, బాలకృష్ణ, మంజుల, సరిత, జ్యోతి, ధనలక్ష్మి, పద్మ, మొదల గువారు సాధకులు పాల్గొ న్నారు. బ్రాహ్మణ కళ్యాణ మండపంలో మహిళా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం గా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చింత మల్ల సుజాత, దండ ధన లక్ష్మి, వై నిర్మల, కె సమత,పో రెడ్డి కవిత లను సన్మా నించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఉమా లక్ష్మి విజయ, రాములమ్మ, సింధుజ, సింధు, విజయ, స్వరూప, కరుణశ్రీ, సామ్రాజ్యం, శోభ, స్వాతి మొదలగు సాధకులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## - ఎమ్మెల్సీ శంకర్ నాయక్

భానుపురి/మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్సీ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను కొనియాడారు. "గురుర్ బ్రహ్మా, గురుర్ విష్ణుః, గురుర్ దేవో మహేశ్వరః" అనే శ్లోకాన్ని ప్రస్తావిస్తూ, గురువు దేవుడితో సమానమని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మనాయక్, హెడ్‌మాస్టర్ లాలునాయక్, ఉపాధ్యాయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముద్రెడ్డి నర్సిరెడ్డి, ఐదవ వ వార్డు ఇన్‌చార్జి కేతావత్ జవహర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు, కొండా లక్ష్మణ్, ప్రవీణ్, బొంగర్ల వినోద్, వేణు, సైదులు, అభి, శివ, దైద, సురేష్



# సీఐ బాబులాల్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

భానుపురి/ఆత్మకూర్

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి. బాబులాల్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూర్ మండల కమిటీ ఆధ్వర్య ంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు.2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వివిధ గ్రామాల ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఐకి అభినం దనలు తెలిపారు. ఉద్యమకారులకు అండగా నిలవాలని కోరారు. స్పందించిన సీఐ బాబులాల్ ఉద్యమకారులకు ఎల్లప్పుడూ సహకరిస్తానని, శాంతి భద్రతలకు కట్టుబడి ఉండాలని సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలా పాలు చోటుచే సుకుంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుసడ్ల సదానందం, మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా, ప్రధాన కార్యదర్శి దొంకదువ్వ రాజన్న, వివిధ గ్రామాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు బుల్లెట్ ట్రైన్ ఉద్యమకారుల అరెస్టు

భానుపురి/సూర్యాపేట టౌన్

నకిరేకల్ లో చెరువు సభకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, కో కన్వీనర్ చల్లమల్ల నరసింహ ను పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేయగా శాంతియుత ఉద్యమం చేపడుతున్న బుల్లెట్ ట్రైన్ ఉద్యమకారులను అరెస్టు చేయడానికి ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు సామాజిక సంఘాలు పెద్ద ఎత్తున ఖండించాయి. కేంద్రం ఇచ్చిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ ను మార్చి ప్రయత్నం చేస్తున్న వారికి వ్యతిరేకంగా శాంతియుత ఉద్యమాలు నిరసనలు చేపడుతున్న బుల్లెట్ ట్రైన్ ఉద్యమకారులను అరెస్టు చేయడం ఏమైనా చర్యని ప్రజాసంఘాలు ఖండిం చాయి. సీఎం సభ గాని ప్రభుత్వ కార్యకలాపాలకు అధికార కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం చేయ కుండా దీక్షలు వినతి పత్రాల నిరసనలు చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం ఏమైనా చర్య అని మండిపడ్డారు. ఉద్యమకారులను అరెస్ట్ చేయడానికి ఖండించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జే వీరయ్య జర్నలిస్టు జలగం మల్లేష్ , కందుకూరి యాదగిరి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర గౌడ్, ఖదీజ్ఞాని వాసి గుండు వెంకన్న, లంబాడ విద్యార్థి సేన అధ్యక్షులు లకావత్ వీరన్న నాయక్, సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సిపిఐ జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, కిరణ్, పవిత్రమైన ఉపాధ్యాయ దినోత్సవం రోజు బుల్లెట్ ట్రైన్ ఉద్యమ కారుడు ప్రొఫెసర్ జానకి రెడ్డి అరెస్ట్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్, యునైటెడ్ ట్రస్మా, విద్యార్థి ఉపాధ్యాయ సామాజిక సంఘాలు తీవ్రంగా ఖండించారు.




# జిల్లా బాల భవన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

భానుపురి /సూర్యాపేట టౌన్



జిల్లా బాల భవన్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా బాల భవన్ సూపరిం టెండెంట్ బండి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రంగంలో విద్యను, నైపుణ్యాన్ని, జ్ఞానాన్ని ఇతరులకు బోధించే వారైనా గురువులేనని అన్నారు. తాము అందించే విద్య, శిక్షణ ద్వారా విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్ద డమే ప్రతి గురువు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందేలా విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యా య వృత్తికి సమాజంలో ఉన్న గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని హమీద్ ఖాన్ అన్నారు. ఎందరో మహనీయులు తమ జీవితాలను సమాజ అభివృద్ధికి అంకితం చేసి, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచారని కొనియా డారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ, ఉపాధ్యాయుడి స్థానాన్ని, విద్యార్థిని తీర్చిదిద్దడంలో ఆయన పాత్రను ఏ సాంకేతికతా భర్తీ చేయలేదని అన్నారు. ఉపాధ్యా యులు కూడా నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యాలను అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. విద్యారు ్థల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యా యులందరికీ ఈ సందర్భంగా ఆయన వందనాలు తెలిపారు. అనంతరం బాల భవన్‌లోని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, కడియాల సత్యనా రాయణ సింగ్, నాసబోయిన ఉమారాణి, బండారు వీరయ్య, సూరేపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..




మిర్యాలగూడ

మిర్యాలగూడ: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నాయక త్వంలో విద్యార్థులు, యువత సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని రెడ్డి కాలనీలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థులు, యువతతో సమావేశం నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి భారీగా బైక్ ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ, బస్టాండ్ మీదుగా రౌండ్ వరకు యువత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ, ఎండి. యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎండి. ఇలియాస్ ఖాన్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, ఎండి. మగ్దుంపాషా, ఎండి. మాజీద్, బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్, యర్రమళ్ళ దినేష్, పిసికె ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



టిజిఇ జెఏసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాదులో లక్ష మందితో జరిగే ఉద్యోగుల సమస్యల సాధన సభ ను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పత్రికను తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ సూర్యపేట జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు దున్న శ్యామ్, తంగెళ్ల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే ఉద్యోగుల సాధన సభను సూర్యపేట జిల్లా నుంచి ఉద్యోగ ఉపాధ్యాయ రిటైర్డ్ ఉద్యోగుల అధికారులను అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలన్నిటిని పరిష్కరించడంలో భాగంగా రాష్ట్ర జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు ఎన్నింటిని పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిజిఇ జెఏసి నాయకులు రేపాక లింగయ్య, నాయిని ఆకాష్ వర్మ, డా. బట్టు గోపి, జి. వెంకటయ్య, బి. శ్రీనాథ్, వలిగొండ కృష్ణ, కొంపల్లి మాత్యగిరి, ఎం. సైదులు, రాంపల్లి శ్రీను, దాసరి వెంకన్న వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు

# మెయింటెనెన్స్ పనులతో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భానుపురి/ఆత్మకూరు

ఆత్మకూరు సబ్‌స్టేషన్ పరిధిలో సబ్‌స్టేషన్ మెయింట ెనెన్స్, పీఎం సోలార్ కుసుమ్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు (ఆదివారం)ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివే యనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయం కారణంగా ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు కామారం, గుడెపాడు, కొత్తగట్టు, మల్కపేట, తిరుమలగిరి, హౌస్‌బు జుర్గ్, కటాక్షపూర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపో నుంది. మెయిం టెనెన్స్ పనుల దృష్ట్యా వినియోగ దారులు ఈ విషయా న్ని గమనించి, విద్యుత్ శాఖ సిబ్బంది కి సహక రించాలని ఏఈ ఆపరేషన్ ఎం. సుదర్శన్ ఒక ప్రకటనలో కోరారు.

